

## గుండెల్లో దాచుకున్న మాదిగ జాతి గోసను

# లక్షల గొంతుల గర్జనై వినిపిద్దాం

### ఓయూలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై మాదిగ లెక్చరర్స్ రాష్ట్ర స్థాయి సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ

హైదరాబాద్,జనవరి19,(ప్రజా కలం ప్రతినిధి) ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కాలేజి ఈసిఈ ఆడిటోరియంలో మాదిగ లెక్చరర్స్ రాష్ట్ర స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఎంఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న సభాధ్యక్షులుగా వివరించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ దేశంలో అత్యున్నత ప్రధాన న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కూడా మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని అమలు చేయకపోవడంలో కాలయాపన చేస్తుండడం ఏమాత్రం తగదని తెలంగాణలో ఉన్న వివిధ కులాల మేధావులు,ప్రొఫెసర్లు, సంఘాల నాయకులు తెలంగాణలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలు అన్నీ కూడా మద్దతు ప్రకటించిన వర్గీకరణ కాలయాపన చేయడం ఏమాత్రం సమంజసంకాదన్నారు. వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న లెక్చరర్లు అందరూ ప్రధాన పాత్ర పోషించి వర్గీకరణ అమలు కొరకై మాదిగ లెక్చరర్స్ ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల ప్రతినిధులు,ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందిలి ఫిబ్రవరి 7 తారీఖున జరగబోవు వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బాధ్యతాయుతంగా పనిచేస్తామని ఈ సందర్భంగా లెక్చరర్స్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాదిగ లెక్చరర్స్ కన్వీనర్ జిల్లా నరసింహ,ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, నాయకులు శ్రీపతి నరసయ్య ,చింత జాన్ విల్సన్ , గట్టు మల్లయ్య,ఇస్మాయిల్ గారు, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షులు కత్తి వెంకటేశ్వర్లు, డా.శ్రద్ధానందం,ప్రిన్సిపల్స్ సంఘ నాయకులు అవిలయ్య,డా.పసుపులేటి మద్దిలేటి గారు,డిగ్రీ, జూనియర్,పాలిటెక్నిక్, గురుకుల మోడల్ స్కూల్, అతిథి అధ్యాపకుల సంఘాల అధ్యక్షులు డా.శ్రద్ధానందం ,గాదె వెంకన్న, విద్యాసాగర్, దామర ప్రభాకర్ రుద్రవరం కృష్ణ,హిమజ, తులసి మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలందరికి సమానత్వం కోసమే భారత రాజ్యాంగం

-చొప్పదండి దుర్గ ప్రసాద్,మారపల్లి రవికుమార్

-8 ఇంక్లైన్ కాలనీలో జ్ఞానమాల విజయవంతం.

-75 సంవత్సరాలు గడుస్తున్న పూర్తిస్థాయిలో రాజ్యాంగం అమలు కాలేదు.

-దేశంలోని దళితులకు రక్షణగా భారత రాజ్యాంగం



ఇంక్లైన్ కాలనీ,జనవరి19:(ప్రజాకలం ప్రతినిధి)దేశ ప్రజలందరి సమానత్వం కోసమే నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాశారని చొప్పదండి దుర్గ ప్రసాద్,మారపల్లి రవికుమార్ లు అన్నారు. ఆదివారం 8 ఇంక్లైన్ కాలనీ పట్టణంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,ఆలయ ఫౌండేషన్,ఆధ్వర్యంలో చేపట్టిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమన్ని చేపట్టరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చొప్పదండి దుర్గ ప్రసాద్,మారపల్లి రవికుమార్ లు హాజరై పూలే,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పదండి దుర్గ ప్రసాద్, మాట్లాడుతూ..ప్రపంచ మేధావి,భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాయడానికి ఎంతో శ్రమించారని వారి యొక్క కృషి ఫలితమే ఈరోజు భారతదేశంలో అన్ని వర్గాలకు హక్కులు కల్పించబడ్డాయి అన్నారు. దళిత అనగారిన వర్గాలు ఆర్థికంగా సమానత్వంగా ఎదిగేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు కాలేదని అవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమలు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి మారపల్లి రవికుమార్ మాట్లాడారు. దేశంలోని దళితులకు రక్షణగా బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ఉందన్నారు. అన్ని రంగాల్లో ఎదిగేందుకు దళిత అనగారిన వర్గాలు బాబాసాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు బొంకూరి మధు,ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ ల నేతృత్వంలో,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో– కన్వీనర్ బొచ్చు శంకర్ అధ్యక్షతన జరిగిన జ్ఞానమాల కార్యక్రమంలో పూలే,అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మధ్యప్రదేశ్ రాష్ట్ర స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ,సీనియర్ ఐఏఎస్ అధికారి,పరికిపండ్ల నరహరి లను, పలువురు అభినందించారు. జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా హాజరైన చొప్పదండి దుర్గాప్రసాద్,మారపల్లి రవికుమార్ లను నిర్వహణ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అడిషనల్ మేనేజర్ బొంకూరి మోహన్,ఐరేని ఉదయ్ కుమార్,బైరం సదానందం,శంకర్ దయాల్ శర్మ, చిలుకల రవి,భత్తుల దేవేందర్ రెడ్డి,ప్రవీణ్,ఎండి బషీర్, కల్వల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సహాయం

రుద్రంగి, జనవరి 19, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని సర్పంచ్ తండా గ్రామానికి చెందిన భూక్యా ప్రవీణ్ అనే యువకుడు ఈ నెల 13వ తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించగా ప్రవీణ్ కు భార్య పూజిత(19), 2 సంవత్సరాల కూతురు, 2 నెలల పాప ఉండడంతో వారి దిన పరిస్థితిని చూసి చలించిపోయిన సేవాలాల్ సోషల్ సర్వీస్ మరియు మానాల గోర్ ఎంప్లాయీస్ వింగ్ ఆధ్వర్యంలో రూ. 50 వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసిన బాండును ఆదివారం ప్రవీణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో ప్రవీణ్ మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ప్రవీణ్ కు ఇద్దరు చిన్న వయసు గల ఆడపిల్లలు ఉన్నారని ప్రవీణ్ కుటుంబాన్ని దాతలు, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సోషల్ సర్వీస్, మానాల గోర్ ఎంప్లాయీస్ వింగ్ సభ్యులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ పథకాల అమలు ఆమోదం పై గ్రామసభలు

గొల్లపెల్లి జనవరి 19 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు పథకాల అమలులో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మండ్ల లబ్ధిదారుల ఎంపిక చేయడం వారి ఆమోదం కోసం ఈ నెల జనవరి తేదీ 21 నుండి 24 వరకు వివిధ గ్రామాలలో గ్రామసభల నిర్వహిస్తున్నారు ఈ గ్రామ సభలో సంబంధిత గ్రామ ప్రత్యేక అధికారితో పాటు ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో జరుగనున్నాయి అని ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు లబ్ధిదారులు పాల్గొనాలని ఎంపీడీఓ సామ రాంరెడ్డి కోరారు

## గోసంగి కుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 19 (ప్రజా కలం) పట్టణంలోని గోసంగి కుల సంఘం నూతన కమిటీ ని ఆదివారం నాడు జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులుగా మామిడిపల్లి పర్శురాం ఎన్నికైయ్యారు. ఎన్నిక అనంతరం ఎన్నికైన సంఘ నూతన అధ్యక్షుడు మామిడిపల్లి పరశురామును ఘనంగా శాలువతో సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనని ఏకగ్రీవం చేసిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారపు కనకయ్య, మొగిలిపాక రామస్వామి, మొండిడ్ల మొగిలి, మొగిలిపాక రాజయ్య ,నిషాని



బాలరాజు, ఎలుకటూరి రామచంద్రం, మామిడిపల్లి హనుమంతు, మొగిలిపాక అరుణ్, నిషాని సత్యనారాయణ, గోదా కిషన్, అంకమల్ల కొమురయ్య, మున్నిగడప నరహరి, సిర రాజు, నిశాన్ని పరశురాం, గజ్జి రాములు, మొగిలిపాక హరికృష్ణ, నిషంపల్లి కాశయ్య, రొడ్డ కనకయ్య, మెట్ పల్లి గోసంగి కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## మల్కాజిగిరి లో వైభవంగా రన్ ఫర్ భారత్ మాత

మల్కాజిగిరి, జనవరి19, (ప్రజా కలం ప్రతినిధి) యువకులలో భరతమాత పట్ల భక్తి నింపే భాగంగా మల్కాజిగిరి లో "రన్ ఫర్ భారత్ మాత" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సఫిల్ గుడా నుండి ఈస్ట్ ఆనంద్ బాగ్ మీదగా సఫీల్ గుడా వరకు సుమారు 5 కిలో మీటర్ల రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు,వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయి ధామం పీఠాధిపతి శ్రీశ్రీ రామానంద ప్రభూజి పాల్గొన్నారు. ముఖ్య వక్తగా ఎబివిపి మాజీ జాతీయ అధ్యక్షులు మురళి మనోహర్ మాట్లాడుతూ ఈ ఐదు కిలోమీటర్లు రన్ భరతమాత వైభవాన్ని చాటటానికి నిర్వహించడం జరుగుతొందని ,మనలో ఎందరో మన దేశ చరిత్ర వైభవం తెలవక భారతదేశం గురించి తక్కువ చేసి మాట్లాడుతుంటామని తెలిపారు. భారతీయులందరూ తమ మాతృభాషలో రాణించే విధంగా ముందుకు సాగాలని ,కుల ప్రస్తావన లేకుండా సామాజిక సమరసత భావంతో ఉండాలని ఇదే సనాతన ధర్మం చెబుతుందని ,దీనికి ఉదాహరణ కుంభమేళ అని తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్



**శంషాబాద్, జనవరి 19,(ప్రజా కలం)** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నూతన సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డుల ప్రక్రియ తేదీ 21-01-2025 నుండి25-01-2025 వరకు ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ సభలను ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తారు గ్రామస్తులు ప్రతి ఒక్కరూ గ్రామ సభలో పాల్గొనాలి ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తాళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## మార్కెట్ చైర్మన్ కు సన్మానం

రుద్రంగి, జనవరి 19, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటికి నూతనంగా ఎన్నుకోబడిన



చెర్మెన్ చెలుకుల తిరుపతి కి రుద్రంగి జిల్లా పరిషత్ హై స్కూల్లో 1987 – 88 సంవత్సరంలో 10వ తరగతి చదివినటువంటి తోటి బాల్యమిత్రులు ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమతోపాటు చదువుకున్న తోటి పూర్వ విద్యార్థి రుద్రంగి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమింపబడిన చేలుకల తిరుపతి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మాతోపాటు చదువుకున్న చిన్ననాటి మిత్రుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కావడం ఎంతో గర్వకారణమని రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులు రావాలని తోటి స్నేహితులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్ర బృందం శ్రీమతి వై. శ్రీవాణి, నల్ల నాగిరెడ్డి, నాగేశ్వరరావు, శంకర్, చక్రవర్తి, చంద్రశేఖర్, ఏ.రవిందర్, పి.శ్రీనివాస్, టీ.గంగాధర్ రమేష్, రవి, అశోక్, గంగాధర్, రవి, ఆంజనేయులు, లక్ష్మిరాజ0, శంకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 19 (ప్రజా కలం) ఫంక్షన్ హాల్ లో ఇబ్రహీంపట్నం మెట్ పల్లి పద్మశాలి సేవ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగానే కుటుంబ సభ్యులకు వన భోజనాల కార్యక్రమంను నిర్వహించగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, శశిధర్, ప్రతాప్, భూపతి, మెట్ పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడు ద్యవనపెల్లి రాజారాం, గౌతమ్, భాస్కర్, ఇబ్రహీంపట్నం, అధ్యక్షుడు మురళీ, సుధీర్, ప్రసాద్, ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షుడు చాట్ల గణేశ్, రాజ్కుమార్ పాల్గొన్నారు.



# తైక్వాండో కలర్ బెల్టులు.. సర్టిఫికెట్ల ప్రధానం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి 19 (ప్రజా కలం)కోరుట్ల పట్టణంలోని నవ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఆదివారం మాస్టర్ తైక్వాండో క్లబ్ కోరుట్ల తైక్వాండో కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ మాస్టర్ జి సంతోశ్, కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ ఎస్ సంతోశ్ ఆధ్వర్యంలో దాదాపు 75 మంది తైక్వాండో ప్లేయర్స్ కి బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ప్రావీణ్యతను బట్టి బెల్టులు,సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వక్త, మోటివేషన్ స్పీకర్ విజేత స్టూడెంట్స్ కౌన్సిలింగ్ సెంటర్ అధినేత శ్రీ పుప్పాల నవీన్ , మాస్టర్ తైక్వాండో క్లబ్ మెట్పల్లి ప్రెసిడెంట్ శ్రీ ఎలుగందుల అజయ్ కుమార్ పాల్గొన్నారు. ప్రముఖ మోటివేషన్ స్పీకర్ పుప్పాల నవీన్ మాట్లాడుతూ తైక్వాండో ప్లేయర్స్ కి జీవితంలో తైక్వాండో ఎలా ఉపయోగపడుతుంది, భవిష్యత్తులో తైక్వాండో శిక్షణ, సర్టిఫికెట్ల ద్వారా ఉన్నత శిఖరాలను ఎలా అదిరోహించాలో ఈ సందర్భంగా మోటివేషన్ స్పీచ్ని ప్లేయర్స్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోలా గంగారావు మాస్టర్ , కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పెండ్లి రాజేందర్, మాస్టర్ ఎగ్జామినర్స్ గా వ్యవహరించారని మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, తైక్వాండో నేషనల్ రెఫరీ, తైక్వాండో నేషనల్ కోచ్, సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనర్ అయిన నావనంది రమేశ్ మాస్టర్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మాస్టర్స్ గజం దీక్షిత, రోహిత్, జశ్వంత్, నవ జ్యోతి హై స్కూల్ కరస్పాండెంట్ సుజాత, అధ్యాపకులు పావని లు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ సంబంధాలను పెంచుతాయి

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 19 (ప్రజా కలం)క్రీడలు స్నేహ సంబంధాలను పెంపోందింపజేస్తాయని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరావు అన్నారు. ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ పోటీలను నిర్వహించారు. క్రికెట్ పోట్లను సీనియర్ సివిల్ జడ్జ్ డి నాగేశ్వరరావు జూనియర్ సివిల్ జడ్జ్ అరుణ్ కుమార్, క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ నాగేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదులు, న్యాయమూర్తులు క్రీడలు ఆడటం పట్ల మానసికంగా ఉత్సాహంగా కొనసాగుతారని తెలిపారు. గెలుపు ఓటమిలను స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు ఆడాలని



కోరారు. న్యాయవాదులు ప్రాక్టీస్ లో బిజీగా ఉండటం వల్ల క్రీడలు ఆడటంతో మానసికంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. బార్ ప్రెసిడెంట్ న్యాయమూర్తుల జట్ల మధ్య పోటీ జరుగగా ఫైనల్ మ్యాచ్ లో బార్ ప్రెసిడెంట్ జట్టు విజయం సాధించింది. ఈ పోటీల్లో జూనియర్ సివిల్ జడ్జ్ నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, ఉజ్జల శ్రీనివాస్, వెంకట నరసయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్, పసునూరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శంకర్ రెడ్డి, మహేశ్, గంగాధర్, శేఖర్, పురుషోత్తం, శంకర్ లతోపాటు బార్ అసోసియేషన్ క్రీడాకారులు సభ్యులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులను కలుసుకోవడం గొప్ప అనుభూతి

## -ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెద్దపల్లి,జనవరి19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పూర్వ విద్యార్థులను కలుసుకోవడం గొప్ప అనుభూతి అని అలనాటి కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అనందం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005 బ్యాచ్ కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం వారు చదువుకున్న మంగపేట పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు చప్పట్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు. పాఠశాలలో బోధించిన ఉపాధ్యాయులు నారాయణ,స్వామి దాస్,సీతా బాయ్,సునిత,వసంత స్వరూప,బుడగ కుమారస్వామి,జానీ శాన్ బాష లు హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి మార్గంలో నడవాలని కొన్ని సందర్భంలో దండించామని,వాటిని విద్యార్థులు తప్పు పట్టుకోవద్దన్నారు. తాము విద్యాబుద్దులు నేర్పిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో రాణిస్తుండడం ఎంతో గర్వకారణమన్నారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత కలుసుకోవడం ఎంతో



సంతోషంగా ఉందన్నారు. వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సమాజహితమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సుమారు 50 మంది విద్యార్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీకి అయ్యప్ప తీర్థప్రసాదాలు అందజేసిన నాయకులు

మెట్పల్లి ప్రతినిధి జనవరి 19 (ప్రజా కలం) నిజాంబాద్ పట్టణంలోని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను ఆదివారం వారి నివాసంలో బి ఆర్ ఎస్ వి స్టేట్ జనరల్ సెక్రటరీ మెడిచెలిమెల నాని కలిసి శబరిమల అయ్యప్ప తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు



# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

## -కులగణన సర్వేతో ప్రతి ఒక్కరికి లబ్ధి
## -రేషన్ కార్డుల విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు
## -రేషన్ కార్డుల దరఖాస్తులు నిరంతర ప్రక్రియ
## -ఎమ్మెల్యే విజయరమణా రావు



సుల్తానాబాద్,జనవరి19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఆదివారం ఎర్పాటు విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతుంటే ప్రతిపక్ష బీఆర్ఎస్,బీజేపీలు ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నాయని మండిపడ్డారు. గత 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క హామీని అమలు పరచలేదని,కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించారని, బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అర్హులైన వారందరికీ కొత్త కార్డులు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని,సంక్షేమ పథకాలను అమలు పరుస్తుంటే హరీష్ రావు,కేటీఆర్ తెల్లారి లేచింది మొదలు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి తోడు బీజేపీ వంతపిడుతుందన్నారు. కుటుంబ ఆర్థిక స్థితి గతుల పైన అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వచ్చి ఇల్లు ఇల్లు తిరుగుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీ లపై సమగ్ర సర్వే చేస్తున్నారని,రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డులో పేరు నమోదులు,తీసివేతలు చేపడుతున్నారని తెలిపారు. 18 లక్షల 515 మంది గతంలో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్నవారు ఉన్నారని,12,07,558 మంది రేషన్ కార్డుల పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. 10 ఎకరాల లోపు ఉన్న వారికి ఏడున్నర ఎకరాల పుష్కి,మూడున్నర ఎకరాల తరి ఉన్న రైతులకు రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని,దాదాపు పేదలందరికీ రేషన్ కార్డులు అందుతాయి అన్నారు. 12 సంవత్సరాల కాలంగా పెళ్లి అయిన నూతన దంపతులకు రేషన్ కార్డులు అందించిన పాపాన బీఆర్ఎస్ పోలేదని ప్రస్తుతం తాము ఆ దంపతులకు రేషన్ కార్డుల ను అందిస్తున్నామని పేర్కొన్నారు. జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులు ఎందుకు రాస్తారోకోలు,ధర్నాలు చేస్తుందో తెలియడం లేదని,ఇందిరమ్మ ఇండ్లు రైతులకు భరోసా,రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఏడాదికి రూ. 12 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు గగ్గోలు పెడుతుందా అర్థం కావడంలేదని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు అందిస్తామని,అనంతరం ప్రభుత్వమే స్వయంగా ఇంటి స్థలం అందించి ఇల్లు నిర్మాణం చేసి ఇస్తుందని తెలిపారు. 29 రాష్ట్రాలలో రైతు కూలీలకు నెలకు రూ. 1000 ఇచ్చిన దాఖలాలు ఏ రాష్ట్రంలో లేవని,దేశవ్యాప్తంగా అది ఒక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డు రాలేదని ఏ ఒక్కరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని గ్రామ సభలలో రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటే అతి త్వరలో రేషన్ కార్డు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగులకు తప్ప ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని,తమ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న,మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి కార్డు అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు,ఈర్ల స్వరూప, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సారయ్య గౌడ్,సాయిరి మహేందర్,ధన నాయక్ దామోదర్ రావు,వేగోళం అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్,చీకట్ల మొండయ్య,కల్లేపల్లి జానీ,పన్నాల రాములు,అమీర్ శెట్టి రాజలింగం,బిరుదు కృష్ణ,ముత్యాల రవీందర్, తిరుపతి,మేకల పోచం,దున్నపోతుల రాజయ్య,ప్రేమ్ చందర్ రావు,రఫీక్,నల్లవెల్లి ప్రభాకర్,గుండా మురళి,గాదాసు రవీందర్,కుమార్ కిషోర్,ఈర్ల శేఖర్,లక్ష్మణ్,శోభ,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,జనవరి19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)



కలెక్టరేట్ లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల జారీ సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో నిమగ్నం అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేటి నుండి ఆర్టిజన్స్ రిలే నిరాహారదీక్షలు

పెద్దపల్లి,జనవరి19:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)ఈనెల 20 నుండి 24 వరకు పెద్దపల్లి టిజి ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ కార్యాలయం ఆవరంలో రిలే నిరాహారదీక్షలు చేపడుతున్నట్లు టివిఏసి జెఏసి జిల్లా చైర్మన్ మల్లోరి కిషన్ రెడ్డి,జిల్లా కన్వీనర్ మట్ట రాజు,కో చైర్మన్లు దుర్గం విశ్వనాథ్, ఎం.ఎల్లయ్య,కో కన్వీనర్ కాంపెల్లి రఘు,జడల సత్యం,కోశాధికారి దేవేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టీజన్లను వెంటనే కన్వర్షన్ చేయాలని ఆతరువాత జెఎల్ఎం,సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు.

విద్యార్హతలను బట్టి ఆర్టిజన్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షలకు జిల్లా నుండి ఆర్టీజన్ కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రిలే దీక్షలకు జిల్లాలోని విద్యుత్ అధిక్రారుల,ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించాలని కోరారు.

# పట్టణ అభివృద్ధికి సహకరించండి

## -పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తాం
## -వాకర్స్ సమస్యలను పరిష్కరిస్తాం
## -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి,జనవరి19: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే విజయరమణా రావు కోరారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం ఉదయం వాకర్స్ తో కలిసి ఎమ్మెల్యే మార్నింగ్ వాకింగ్ చేశారు. అనంతరం మైదానానికి సంబందించిన పలు సమస్యలను వాకార్స్ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగ తొందరలోనే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించబోయే కళాశాల భవనాన్ని వాకర్స్ లకి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామన్నారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిచడమే ప్రభుత్వ లక్షమన్నారు. అభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. వాకర్స్ కు అనుగుణంగా మంచి వాకింగ్ ట్రాక్ ను నిర్మిస్తామని వాకర్స్ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు సరదాగ కళాశాల మైదానంలో క్రికెట్,బ్యాట్మింటన్ క్రీడాకారులతో కలిసి ఆడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్స్ సభ్యులు,పట్టణ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు


పెద్దపల్లి,జనవరి19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రంగంపల్లిలో ఆదివారం గ్యార్మీ షరీఫ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ బారి,ప్రధాన కార్యదర్శి సోమిషెట్టి తిరుపతి,వైస్ ప్రెసిడెంట్ అజయ్,జాయింట్ సెక్రటరీ ఎండీ జహంగీర్,క్యాషియర్ ఎండీ అఫ్జల్,తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు,సంఘ లారీ యమానుల తోపాటు ఈ వేడుకల్లో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి గ్యార్మీ జెండాతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరణా రావు,కాంగ్రెస్ నాయకులు,హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో స్థానిక ముస్లీం సోదరులు పాల్గొన్నారు.



# మెగా వైద్య శిబిరం సక్సెస్

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 19 (ప్రజా కలం)జగ్గాసాగర్ గ్రామంలో రెనె హాస్పిటల్ డాక్టర్ బంగారి స్వామి ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాంపు నిర్వహించారు. సుమారు 300 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు జగన్ గౌడ్, భోగ గంగాధర్, గ్రామ అభివృద్ధి కమిటీ, డాక్టర్ అజయ్ కృష్ణ, మార్కెటింగ్ మేనేజర్ అభిలాష్ రెడ్డి, మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ లు సోమిడీ రామక్రిష్ణ, నూతిపెల్లి వెంకటేశ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## విదేశీ విద్య అవకాశాల కోసం శిక్షణ తరగతులు..

గోదావరిఖని, జనవరి 19: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి మాజీ ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు, అవుట్‌సోర్స్ పిల్లలకు విదేశీ విద్యా అవకాశాలు, కెరీర్ పురోగతి ఎంపికలను అందించడానికి సింగరేణి సంస్థ, వాల్మీకి గ్రూప్, సికింద్రాబాద్ సహకారంతో వాల్మీకి గ్రూప్, సికింద్రాబాద్ వారు తేది 27.01.2025 నుండి సింగరేణి ఏరియాల వారిగా మొత్తం 12 ప్రాంతాలలో వాల్మీకి గ్రూప్ అవగాహన కార్యక్రమాలను ప్రతి ఏరియాలో అధ్యాపకులను నియమించి ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం 27.01.2025 నుండి ప్రారంభమవుతుందనీ, కార్యక్రమం యొక్క పూర్తీ షెడ్యూల్‌ను త్వరలోనే తెలియజేస్తామని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వివరముల కొరకు గనులు, డిపార్ట్మెంట్ లలో శాఖాదికారులను, సంక్షేమాధికారులను సంప్రదించలని కోరారు.

## జీడికే 11 ఇంక్లైన్ గని పై కార్మికులకు ఆరోగ్య అవగాహన..

గోదావరిఖని, జనవరి 19: (ప్రజా కలం ప్రతినిధి)

ఆర్.జి-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు, రామగుండం ఏరియా హాస్పిటల్ డిప్యూటీ సీఎంవో డా. ఆర్. కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో జీడికే 11 ఇంక్లైన్ గని వద్ద ఉద్యోగులు ఆరోగ్యంగా జీవించడం కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురుంచి డా. కే. పద్మ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే. పద్మ మాట్లాడుతూ..



హెచ్.ఎం.పి.వి. వైరస్, బీపీ, మధుమోహం యొక్క లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. సీతల పానీయాలు, మద్యం సేవించడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది అని పేర్కొన్నారు. తాజా పళ్ళు, కూరగాయలు బీన్స్ వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలనీ. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడికే 11 ఇంక్లైన్ గని మేనేజర్ బి. మల్లేశం గని సేఫ్టీ ఆఫీసర్ ఎం. మల్లేష్, సంక్షేమ అధికారి రవీందర్, గని పిట్ సెక్రెటరీ నాయిని శంకర్, వాసీ అక్రమ్, వెంటిలేషన్ ఆఫీసర్ ఇతర అధికారుల, సూపర్వైజర్లు లు కార్మికులు పాల్గొన్నారు.

## 'వినోద భోజనంబు' లో నవ్వులు రువ్విన చంద్రపాల్..

గోదావరిఖని, జనవరి 19: (ప్రజా కలం ప్రతినిధి)

ప్రముఖ హాస్య చిత్రాల దర్శకుడు స్వర్గీయ జంధ్యాల జయంతి సందర్భంగా హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీ ఓపెన్ ఎయిర్ థియేటర్ లో హైదరాబాద్ హ్యూమర్ క్లబ్ శనివారం రాత్రి నిర్వహించిన 'వినోద భోజనంబు' నవ్వుల నజరానా హాస్య వినోద కార్యక్రమంలో గోదావరిఖని స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చంద్రపాల్ స్టాండప్ కామెడీతో



ప్రేక్షకుల్లో నవ్వులు పూయించి ప్రశంసలందుకున్నారు. నిర్వాహకులు, అతిథులు అతిధిలు, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, దూరదర్శన్ ప్రయోక్త ఓలేటి పార్వతీశం చంద్రపాల్ కు జ్ఞాపికను అందచేసి అభినందించారు. అనంతరం గోదావరిఖని స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశాఖపట్నం ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ అధ్యక్షులు ఎం.వి సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ఫేం కళాకారుడు ప్రకాష్, డేవిడ్ రాజు, కుమారితో కలిసి చంద్రపాల్ ప్రదర్శించిన కామెడీ స్కిట్స్ రాత్రి రైలు ప్రయాణం, చికెన్ సిక్స్టీ ఫైవ్, విందు భోజనం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచాయి. ఇంకా ఈ కార్యక్రమంలో శరత్ చంద్ర, వారణాసి కృష్ణమూర్తితోపాటు హాస్య కళాకారులు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తాం

### -సుల్తానాబాద్ మండలం బిజెపి అధ్యక్షుడు కందుల శ్రీనివాస్.

సుల్తానాబాద్,జనవరి19:(ప్రజాకలం ప్రతినిధి)రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నుండి సర్పంచ్,ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించుకొని విజయం సాధిస్తామని సుల్తానాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అన్నారు,ఆదివారం భారత ప్రధాని నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమం బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి సుల్తానాబాద్ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో వీక్షించడం జరిగిందనికందుల శ్రీనివాస్ తెలిపారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వం 2024 లో భాగంగా పెద్ద సంఖ్యలో సభ్యత్వం చేయడం జరిగిందని అన్నారు.అలాగే పెద్ద మొత్తంలో క్రియాశీలక సభ్యత్వం జరిగిందన్నారు,సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులకు కార్యకర్తలకు కార్యకర్తలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సుల్తానాబాద్ మండల పార్టీ అధ్యక్షునిగా నాకు అవకాశం ఇచ్చిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీ జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని అందరిని కలుపుకుని పార్టీని ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన కందుల శ్రీనివాసు ను నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మల్క భాగ్యలక్ష్మి,కొల్లూరి సంతోష్,ఇగురం రామస్వామి,పెరక రమేష్,మెండే శంకరయ్య,నర్సింగజు రమేష్,కొమ్మిడ్డి కుమార్ రెడ్డి,వడ్లకొండ మహేష్ గౌడ్,శేఖర్ మాస్టర్,జెట్టి శ్రీనివాస్,రామ్ రెడ్డి,పొన్నం మనికాంత్,కుమార్,బాలకృష్ణ,దాసరి వెంకటేష్,రాజు,పొలం వేణు వెంకటేష్,మనోహర్,ముత్యాల రాజు,దశరతం తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం..

### - కాళేశ్వరం జోన్ పరిధి పోలీసులకు క్రీడలు
### - రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో కూడా రాణించి మంచిపేరు తీసుకురావాలి
### - అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు
### - గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో సందడి



గోదావరిఖని, జనవరి 19: (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ మైదానంలో ఆదివారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు పోలీస్ అధికారులతో కలిసి ఘనంగా క్రీడలను ప్రారంభించారు.

అనంతరం అడ్మిన్ డీసీపి మాట్లాడుతూ..పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం 24/7 విధినిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. ఆటల్లో గెలుపోటములనేవి సహజమన్నారు. గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు.

క్రీడల్లో గెలుపు కంటే పాల్గొనడం, పార్టిసిపేషన్ ముఖ్యమన్నారు. ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉంటారని, అలాంటి నిర్విరామ విధులలో ఉన్న పోలీసులకు స్పోర్ట్స్, గేమ్స్ అనేవి నూతన ఉత్సాహంతో పాటు ఉల్లాసాన్ని కలిగిస్తుందని, సిబ్బందికి ఎల్లప్పుడు పని ఒత్తిడి తట్టుకోవడానికి, శక్తిని ఇవ్వడానికి ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని, ఈ క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించు కోవాలని గెలుపోటములను ఏదైనా స్ఫూర్తిగా తీసుకోవాలని ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాళేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.

ఈ పోటీలు రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీస్ టీమ్స్ మధ్య షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, తగ్గాఫర్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జవలిన్, అథెలిటిక్స్ క్రీడలు లలో సెలక్షన్ లు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్ కుమార్, తదితరులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టుతాం

### -ఈనెల 21 నుండి 23 వరకు వార్డు సభలు
### -ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
### -మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి,జనవరి 19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టుతామని మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేశ్ అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల విధివిధానాలపై పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం అన్ని వార్డు అధికారులు,కార్యాలయ సిబ్బందితో కమిషనర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేశ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో వార్డు అధికారులు,సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.పట్టణంలోని అన్ని వార్డులలో కౌన్సిలర్ల సహకారంతో ప్రభుత్వం నుండి వచ్చిన నివేదికల ప్రకారం సర్వే నిర్వహించినట్లు తెలిపారు.సమగ్ర సర్వే ద్వార 884,మీ సేవల ద్వార 1675 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కోన్నారు.అట్టి నివేదికలను వార్డుల వారిగా వార్డు సభ నిర్వహించి వార్డు కౌన్సిలర్,ప్రజల సమక్షంలో వారి ముందు ఉంచడం జరుగుతుందన్నారు.అందులో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు వార్డు సభలో రానట్లయితే ఆందోళన చెందవల్సిన అవసరం లేదని,వారు వార్డు సభలో మున్సిపల్ సిబ్బందికి గాని,మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కౌంటర్ లో దరఖాస్తులు సమర్పించుకొనటకు వెసులుబాటు కల్పించామన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని,ఎవరి మాటలు నమ్మవద్దన్నారు.వార్డు సభలు ఈనెల 21 నుండి 23 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.21న ఉదయం వేళ:1,7,13,19,25,31, మధ్యాహ్నం వేళ:2,8,14,20,26,32





వార్డుల్లో,22న ఉదయం వేళ: 3,9,15,21,27,33, మధ్యాహ్నం వేళ: 4,10,16,22,28,34 వార్డుల్లో, 23న ఉదయం వేళ:5,11,17,23,29,35, మధ్యాహ్నం వేళ:6,12,18,24,30,36 వార్డుల్లో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పెద్దపల్లి,సుల్తానాబాద్ మున్సిపల్ మేనేజర్లు శివప్రసాద్,అలీం,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం,అకౌంటెంట్ నాగవేణి,వార్డు అధికారులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణ పై లేదు..

### - కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న యాజమాన్యం
### - ఓసిపి-5 యాజమాన్యం తీరు పై కన్నెర్ర చేసిన ఏఐటియుసి గుర్తింపు సంఘం నాయకులు

గోదావరిఖని, జనవరి 19: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న తీరు పై ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు కండ్లెర్ర చేశారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. ఓసిపి 5 లో ట్రేనింగ్ లేని ఆపరేటర్ లతో వాల్వోలను నడిపించి వాల్వో ప్రమాదానికి ఓసిపి 5 అధికారులు కారణమని వారు ఆరోపించారు అదేవిధంగా టెక్నిషియన్స్ లేకుండా మజ్దూర్ లతో పనులు చేయించుతున్నారని, కార్మికులు ప్రమాదాలకు గురయితె ఎవరు బాధ్యత వహిస్తారని ఓసిపి 5 యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఓసిపి 5 లో అధికారుల నిర్వాకం వల్ల నిన్న జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడని, ఓసిపి 5 యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఇట్టి ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఓసిపి 5 యాజమాన్యం కార్మికుల సమస్యల పరిష్కారం లో గుర్తింపు సంఘం కు ప్రాధాన్యత ఇవ్వకుండా, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలలో కార్మికుల భద్రత పై తీసుకున్న నిర్ణయాలను అమలు చేయకుండా ఇతర యూనియన్ లతో చెట్టాపట్టాలేసుకుంటూ ప్రమాదాలకు కారకులౌతున్నారని వారు ఆరోపించారు.

ఓసిపి 5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఓసిపి 5 యాజమాన్యం పై సింగరేణి ఉన్నాతాదికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ వన్ లో కార్మిక కుటుంబాలకు మురికి నీటిని సరఫరా చేస్తున్నారని, కార్మిక వర్గం కష్టపడి సంస్థ కు కోట్లాది రూపాయలు లాభాలు తీసుకవస్తె కార్మిక కుటుంబాలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడం లో ఆర్జీ వన్ యాజమాన్యం వైఫల్యం చెందిందని ఆరోపించారు, ఇంకా కొద్ది రోజుల్లో వేసవి కాలం వచ్చిందంటే ఇంకా ఇబ్బందులకు గురవుతారని, వెంటనే ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నీటిని సరఫరా చేయాలని డిమాండ్



చేశారు. అదేవిధంగా కంపెనీ క్వార్టర్స్ ను రిపేర్ కోసం కార్మికులు దరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి సమయం తీసుకుంటూ మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా యూనియన్ కు మెంబర్ షిప్ కార్యక్రమంలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, ఇతర యూనియన్ లు చేసే మాటలు పట్టించుకోవద్దని కోరారు.

కార్మికుల హక్కుల కోసం, సంస్థ అభివృద్ధికి ఏఐటియుసి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, గుర్రం ప్రభుదాస్, గండి ప్రసాద్, ఉదయభాను, మాదిరెడ్డి శ్రీధర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, దొంత సాయన్న, కే.శ్రీనివాస రావు, బలుసు రవి, చెప్యాల భాస్కర్,ఆకునురి శంకరయ్య, గొడిశెల నరేశ్, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్, కలవేణి రాజేశ్, ఏగోలపు శంకరయ్య, కొప్పుల లింగయ్య, నంది నరేశ్, సదా మల్లేష్, ఆకుల సురేష్, ఊరడి అంజయ్య, బి.కనకయ్య, జే.దేవయ్య తదితరులు పాల్గొన్నారు.





# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు.

-క్రీడల్లో గెలుపు ఓటములు సహజం.

-హనుమంతునిపేట గ్రామంలో జి.టి.ఆర్.క్రికెట్ కప్.



పెద్దపల్లి,జనవరి19:(ప్రజాకలం ప్రతినిధి)మండలంలోని హనుమంతుని పేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గన్నమనేని తిరుపతిరావు ఆధ్వర్యంలో జి టి ఆర్ కాప్ 2025 హనుమంతుని పేట గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం తో ముగిసాయి.క్రికెట్ టోర్నమెంట్లోలో భాగంగా ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు హాజరై ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.విజేతగా గెలుపొందిన వారికి కప్పుతో పాటు రూ.10,016,రన్నర్ గా నిలిచిన వారికి రూ .5,016,క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు చేతుల మీదుగ ప్రధానం చేశారు.ముందుగా ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుని గజమాల,శాలువాలతో గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ.క్రీడల్లో ఓడినా గెలిచినా నైపుణ్యం అభివృద్ధి చెందుతుందన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి,దేహదారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.తెలుగు వారి సంస్కృతీ,సంప్రదాయాలను ప్రతిబింబింప చేసే సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడ అయినటువంటి క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు.యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడతాయన్నారు.ఈ టోర్నమెంట్స్ ను స్ఫూర్తిగా తీసుకొని అన్ని గ్రామాల్లో ఇలాంటి గ్రామీణ క్రీడలు నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గన్నమనేని తిరుపతిరావు,పోల్సాని సుధాకర్ రావు,మాజీ సర్పంచి సదయ్య,గుజ్జుల కుమార్,పెద్దపల్లి ప్యాక్స్ చైర్మన్ నరసింహ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరే సంతోష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్,తీగల సతీష్,గుర్రాల వాసు,నాంసని శ్రీనివాస్,తూముల మహేష్,నరేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.






# క్లాస్ మేట్స్ స్నేహం కలకాలం ఉంటుంది

-శ్రీకృష్ణుడు,కుచేలుడు వలె స్నేహాన్ని మర్చిపోరాదు.

-ఆపదలో ఆదుకోవడం నిజమైన స్నేహితుని లక్ష్యం.


-పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో ముందు ఉండాలి.

-ఎస్ఎస్ సి బ్యాచ్ మేట్స్ పూర్వ సమ్మేళనంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.

సుల్తానాబాద్,జనవరి19:(ప్రజాకలం ప్రతినిధి)సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో 1981-82 సంవత్సరం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు 10 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో గల విజయ ఏసీ గార్డెన్ లో జరిగింది.ముందుగా ఎమ్మెల్యే విజయరమణ రావుని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.అనంతరం అప్పటి ఉపాధ్యాయులు,గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.క్లాస్ మేట్స్ స్నేహం కలకాలం గుర్తుంటుందని అన్ని బంధాల కంటే స్నేహబంధం కమ్మనైనదని తీయనైనదని, కల్మషం లేని గొప్పదన్నారు.శ్రీకృష్ణుడు,కుచేలుడు వలె ఎవరు ఏ స్థాయిలో ఉన్నప్పటికీ స్నేహితులను మర్చిపోరాదని అన్నారు.ఈ సిద్ధాంతాన్నే తాను అనుసరిస్తున్నానని,తాను ఈ స్థాయిలో ఉండటానికి స్నేహితులు కూడా ఒక కారణమన్నారు.స్నేహితులకు ఆపదలో సాయం అందించేవారు నిజమైన స్నేహితులని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో ముందు ఉండాలన్నారు.ఇందుకు తన వంతు సహకారం ఉంటుందని విజయరమణ రావు పేర్కొన్నారు.కాలేజీలో చదివినప్పటి గత స్మృతులను తోటి విద్యార్థులతో కలిసి విజయరమణ రావు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బిరుదు



సమత కృష్ణ,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం.రవీందర్,10 తరగతి బ్యాచ్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com